రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పలు చోట్ల పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశంలోనే మొదటిసారిగా ఐటీ, మరెన్నో రంగాలను తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. దేశాభివృద్ధి కోసం రాజీవ్‌గాంధీ తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ రూరల్: జిల్లా పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు


గూడూరులో..


కేసముద్రంలో..


నర్సింహులపేటలో..


పెద్దవంగరలో..


గార్ల: తిర్లాపురంలో..


తొర్రూరులో..


దంతాలపల్లిలో..


మరిపెడలో...


కురవిలో..


నెల్లికుదురు: నివాళులర్పిస్తున్న నాయకులు


దోర్నకల్‌లో..

క్లుప్తంగా

ట్రస్మా జిల్లా కమిటీ ఎన్నిక



తొర్రూరు: ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ ఎన్నికయ్యారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా కమిటీ ఎన్నికలు ఆదివారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిర్రా యాకాంతం గౌడ్, కోశాధికారిగా వక్కంతుల అప్పారావు, ప్రధాన సలహాదారుగా కుడుముల శంబారెడ్డి, సలహాదారుగా అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె. శ్రీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఫొటోగ్రఫీలో బహుమతి



కురవి: ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అకాడమీ నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఫొటోగ్రఫీ పోటీలో కురవి మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఎరబోయిన శంకర్‌కు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ బహుమతిని సాధించాడు. ఏపీలోని విజయవాడ నగరంలోని పింగళి వెంకయ్య రోటరీ ప్లాటినం జూబ్లీ ఆడిటోరియంలో జరిగిన బహుమతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలసిల్ల రఘురాం చేతులమీదుగా బహుమతిని సాధించినట్లు శంకర్ ఆదివారం తెలిపారు.

ముత్యాలమ్మ పండుగ

కేసముద్రం: మండల కేంద్రంలో ముత్యాలమ్మ పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, ధన్నసరి సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి, ఎంపీటీసీ ఆగె మంజుల, నీలం దుర్గేష్, కముటం శ్రీనివాస్, గుగులోతు వీరునాయక్, బాలునాయక్ పాల్గొన్నారు.

తీజ్ వేడుకలు



మహబూబాబాద్ రూరల్: లంబాడ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే తీజ్ పండుగ వేడుకలను మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామ శివారు చంద్రు తండాలో బీజేపీ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

కేసముద్రం: మండల కేంద్రంలోని ముత్యాలమ్మగుడి ఆవరణంలో స్థానిక వార్డు సభ్యుడు నర్సింగం వెంకటేశ్వర్లు తన సోదరి రేవతి జ్ఞాపకార్థం నిర్మించిన మినీ వాటర్‌ప్లాంట్‌ను ఆదివారం ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, ఎంపీటీసీ ఆగె మంజుల, నీలం దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్ పాల్గొన్నారు.

రైళ్లను పునరుద్ధరించాలి

కేసముద్రం: కేసముద్రం రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ రద్దయిన పలు రైళ్లను తిరిగి పునరుద్ధరించాలంటూ కాంగ్రెస్, సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో స్టేషన్‌మాస్టర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, సర్పంచ్ గంట సంజీవరెడ్డి, ఎండి.అయూబ్ ఖాన్, బండారు దయాకర్ పాల్గొన్నారు.

పరామర్శ..



నెల్లికుదురు: మండలంలోని తారాసింగ్ బావితండాలో గుగులోతు శంకర్ నాయక్, గుగులోతు రాజన్న నాయక్‌ల మాతృమూర్తి గుగులోతు మారోని ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, పీసీసీ ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎడ్ల యాదవరెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

దాడిని ఖండిస్తున్నాం..

నెహ్రూసెంటర్: హైదరాబాద్‌లో గిరిజన మహిళపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లకంటి సూర్యం, కేసముద్రం మండల కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

పోస్ట్‌మాస్టర్ అవినీతిపై విచారణ

మరిపెడ రూరల్: మండలంలోని బుర్హాన్‌పురం పోస్ట్‌మాస్టర్ బానోతు వెంకన్న కొంత కాలంగా అవినీతికి పాల్పడుతున్నాడని గ్రామస్తులు తపాలా శాఖ ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ సబ్ డివిజన్ తపాలా సహాయ పర్యవేక్షకులు లావుడ్య సైదానాయక్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి విచారణ చేట్టారు. ప్రతీ పనిలో చేతి వాటం ప్రదర్శించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న పోస్ట్‌మాస్టర్ వెంకన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు విచారణ చేపట్టిన అధికారులు తపాలా కార్యాలయంలోని రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. వెంకన్నపై వచ్చిన ఆరోపణలపై 6నెలల పాటు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు సైదా నాయక్ పేర్కొన్నాడు.

కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి

పెద్దవంగర: సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి గోపాల్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని అవుతాపురం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కృష్ణామూర్తి శర్మ, నాయకులు బొమ్మెరబోయిన రాజు యాదవ్, అశోక్, వార్డు సభ్యులు రేణుక, అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నెల్లికుదురు: మండలంలోని రత్తిరాం తండాలో రూ.7లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు తండవాసులతో కలిసి ఆదివారం ప్రారంభించినట్లు బీఆర్ఎస్ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ గుగులోతు బిక్కు నాయక్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు సజ్జన్, అశోక్, మస్తాన్, సేత్రాం పాల్గొన్నారు.

బీజేపీతోనే సామాన్యులకు న్యాయం

తొర్రూరు: బీజేపీతోనే సామాన్యులకు న్యాయం జరుగుతుందని కర్నాటకలోని దార్వాడ్ ఎమ్మెల్యే మహేష్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని కిరాణ మర్చంట్ వెల్ఫేర్ భవనంలో బీజేపీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, లేగా రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మహేష్ మాట్లాడారు. ప్రధాని మోదీ దేశానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చాడని గుర్తు చేశారు. మరో మారు దేశంలో బీజేపీ నాయకత్వంలో ఎన్‌డీఏ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడుతామన్నారు. పాలకుర్తిలో బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు.


మాట్లాడుతున్న మహేష్

కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, పాకనాటి దామోదర్‌రెడ్డి, యాకన్న, కోటేశ్వర్‌రావు, రంగు రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

కురవి: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని, వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం అన్నారు. ఆదివారం మండలంలోని రాజోలు గ్రామంలో గ్రామ శాఖ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బందెల సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొలిశెట్టి రాములు, ప్రధాన కార్యదర్శిగా కొక్కు దయాకర్, కార్యదర్శులుగా పాశం రాంరెడ్డి, గండు కృష్ణ, కోశాధికారిగా గుంటుక అశోక్‌తోపాటు అనుబంధ సంఘాల కార్యవర్గాలను ఎన్నుకున్నారు.

ఎంపీ కవిత పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాహుల్ నగర్ కి చెందిన గార్లపాటి రమేష్ రెడ్డి (రేషన్ డీలర్) గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం ఎంపీ కవిత మృత దేహానికి నివాళులర్పించారు.

ముత్యాలమ్మతల్లికి బోనాల సమర్పణ


మహబూబాబాద్ రూరల్: ఆలయం వద్ద భక్తుల క్యూ

మహబూబాబాద్ రూరల్: బోనాల పండుగ, ముత్యాలమ్మ తల్లులకు మొక్కుల చెల్లింపును పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కొత్త, పాతబజార్లలో గల ముత్యాలమ్మతల్లి దేవాలయాల వద్ద ఆదివారం భక్తుల సందడి కనిపించింది. భక్తులు గ్రామ దేవతలకు పూజలు చేయడం కార్యక్రమాలు నిర్వహించారు. టౌన్ సీఐ సతీష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్, టౌన్, ఏఆర్, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తు విధులు నిర్వహించారు.


దోర్నకల్: పాతదోర్నకల్‌లో బోనాలతో మహిళల ఊరేగింపు

దోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం పలు వీధులకు చెందిన మహిళలు ముత్యాలమ్మతల్లికి బోనాలు చెల్లించుకున్నారు. గాంధీసెంటర్‌లోని ముత్యాలమ్మతల్లి ఆలయంలో బోనాలు చెల్లించుకునేందుకు మహిళలు బారులుదీరారు. పాతడోర్నకల్‌లో డప్పుచప్పుల్లతో ఊరేగింపుగా మహిళలు బైపాస్ రోడ్డులోని ముత్యాలమ్మతల్లి ఆలయానికి వచ్చి బోనాలు చెల్లించుకున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న నాగజ్యోతి

కొత్తగూడ: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ కరెంటు కోతలు, ముఠా కుమ్ములాటలను చూడాల్సి వస్తుందన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజాసంక్షేమం కోసం పని చేసే బీఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ముందుగా అంబేడ్కర్, ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావు విగ్రహాలకు పూలమాల వేశారు. కార్యక్రమంలో వేలుబెల్లి ఎంపీటీసీ సభ్యురాలు మోకాళ్ల సంతోషారాణి, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వేణు, నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెహ్రూసెంటర్: కులవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మేరు కులస్తులకు కుట్టుమిషన్లు ఇవ్వాలని మేరు సంఘం జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ సోమ కోటేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం సంఘం పట్టణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సోమ కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. కుల వృత్తిపైనే ఇప్పటికీ ఆధారపడి మేరు కులస్తులు జీవనం సాగిస్తున్నారన్నారు. 50ఏళ్లు దాటిన మేరు కులస్తులకు ఆసరా పింఛన్లు ఇవ్వాలని కోరారు. మేరులను బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెన్ను ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా సోమ అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పెండ్యాల వేణు, సోమ రాజు, బోనగిరి ఉపేందర్, బద్రి నారాయణ, కార్యదర్శులుగా పెండ్యాల రఘు, కీర్తి శ్రీనివాస్, సింగు శ్రీనివాస్, పుండ్యాల రాజు, తాళ్ల ప్రవీన్ ఎన్నికయ్యారు.

సంజీవ్‌నాయక్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్: సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంజీవ్ నాయక్ గిరిజనుల కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తూ తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంలో ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ హనుమనాయక్, రాష్ట్ర మహిళా సేన ప్రధాన కార్యదర్శి లకావత్ పద్మాబాయి, అనిత బాయి, వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోతు రాములునాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ వినోద్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మాలోత్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధరావత్ వెంకన్ననాయక్

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

పెద్దవంగర: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకురాలు ఎన్ఆర్ఐ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో నిర్వహించన్ను విస్తృతస్థాయి సమావేశానికి మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గానాయక్, మండల ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు దేవేంద్ర, సీనియర్ నాయకులు కుమారస్వామి, మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సురేష్

సంక్షిప్త సమాచారం

నూతన కార్యవర్గం ఎన్నిక



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల నూతన కార్యవర్గం కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు జిల్లా బాధ్యులు గురునాథరావు, అప్పారావు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా దిడ్డి అనిల్, కార్యదర్శిగా మోత్కూరు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వెంపటి విజయ్ కుమార్ సభ్యులను నియమించామన్నారు.

అర్హులకు ఇళ్లు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి ఇళ్లు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి తండా సందీప్ డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలపై మండలంలోని ముడుపుగల్ గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు కార్యక్రమంలో నాయకులు సతీష్, శేఖర్, విజయ్, వినయ్, నరసయ్య పాల్గొన్నారు.

ఖర్గేను కలిసిన బలరాంనాయక్

మహబూబాబాద్ రూరల్: అఖిల జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ ఆదివారం ఢిల్లీలో కలిశారు. తెలంగాణ పీసీసీ ఎస్సీ, ఎస్టీ నాయకులతో మల్లికార్జున ఖర్గే సమావేశం అయ్యారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధ ఉన్నారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా అశోక్ గౌడ్



పెద్దవంగర: సోషల్ మీడియా మండల యూత్ కోఆర్డినేటర్‌గా మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన రంగు అశోక్‌గౌడ్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టారు.

కొత్త రుణాలు ఇవ్వాలి

బయ్యారం: రైతులకు ఉన్న రుణాలన్ని మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, పోషాలు, భద్రయ్య, పాపయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

ఇనుప రాడ్లు చోరీ

దోర్నకల్: మండలంలోని వెన్నారం–తొడేళ్లగూడెం మధ్య వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనుల వద్ద రూ.42వేల విలువ చేసే ఇనుప రాడ్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. సూపర్‌వైజర్ రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బి.ఉపేందర్‌రావు తెలిపారు.

అంగన్‌వాడీ ఆయా మృతి

కురవి: మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఆయా బుడమ లక్ష్మీనర్సమ్మ(70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. లక్ష్మీనర్సమ్మకు ఇద్దరు కుమార్తెలుండడంతో పెద్ద కుమార్తె భద్రకాళీ తల కొరివి పెట్టింది.

గుండె పోటుతో వ్యక్తి మృతి



తొర్రూరు: గుండె పోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం డివిజన్ కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.. దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన బచ్చు ప్రసాద్ (45) అస్వస్థతకు గురి కాగా ఆదివారం తొర్రూరులోని ఆస్పత్రికి ద్విచక్రవాహనంపై భార్య పుష్పతో కలిసి వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. బైక్‌పై ఉన్న వ్యక్తి కింద పడగా, ప్రసాద్ పట్టణంలోని కిరాణ దుకాణంలో మంచినీళ్ల బాటిల్ కొనుక్కొని నీళ్లు తాగి అక్కడికక్కడే కుప్పకూలాడు. గుండెపోటుతోనే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుడికి కూతురు మోక్షిత, కుమారుడు ప్రణీత్‌చంద్ర ఉన్నారు. భార్య పుష్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో నాయకుడి మృతి

గార్ల: మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు కొత్త లింగారెడ్డి(57) గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఆదివారం ఆయన మృతదేహంపై నాయకులు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడుగంగావత్ లక్ష్మణ్‌నాయక్, దనియాకుల రామారావు, కవిత, హరి, గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సంఘం మాజీ నాయకుడు..

బయ్యారం: వీఆర్ఏల సంఘం మాజీ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన మండ విశ్వనాథ(80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. భద్రాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, పలువురు నాయకులు నివాళులర్పించారు.

రావూజీ ఆశయాలను సాధిద్దాం

గార్ల: కాంగ్రెస్ గుండాల చేతిలో హత్యకు గురైన గిరిజన సంఘం జిల్లా నాయకులు ఇస్లావత్ రావూజీ ఆశయాల సాధనకు యువత ముందుండి పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రావూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని వెంకటాపురం తండా క్రాస్‌రోడ్డు వద్ద రావూజీ స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లోకేశ్వరరావు, నాయకులు హరి, గిరిప్రసాద్, వశ్యా, శ్రీను పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కురవి: సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కురవి మండలం నల్లెల్ల గ్రామంలో ఆదివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పేకాట ఆడుతున్న ఉపేందర్, కల్యాణ్, రాజేశ్, నవీన్‌లను అదుపులోకి తీసుకుని, రూ.10వేలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీరోలు ఎస్సై రమాదేవి తెలిపారు.

ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు



చిన్నగూడూరు/దోర్నకల్/కురవి/దంతాలపల్లి: డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ మాలోత్ కవిత పుట్టింటికి వెళ్లి తండ్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే రెడ్యాను శాలువాలతో, గజమాలతో సత్కరించారు. 5 క్వింటాళ్ల భారీ కేక్‌ను బహుమతిగా అందించారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ ఎమ్మెల్యేపై అభిమానంతో ప్రతీ సంవత్సరం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా భారీ కేక్ తయారు చేయించి ఉగ్గంపల్లికి తీసుకెళ్లి ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించాడు.